తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
సోమవారం
01 జూలై 2024
పేజీలు : 08
Follow :

# కొత్త పోస్టు.. కొత్త జిల్లా..
# పాలనపై పట్టు బిగించేనా..?



**కొత్తగా అడుగుపెట్టిన ఈ జిల్లా పాలనపై కొత్త బాసు పట్టు బిగించేనా.. అనే చర్చలు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో జోరుగా సాగుతున్నాయి. కొత్త బాస్ కు అనేక సమస్యలు సవాలుగా మారనున్నాయి. కొత్త బాసు ఆఫీసులోనే కొన్ని అవినీతి తిమింగలాలు ఉన్నాయనే ఆరోపణలు వినవస్తున్నాయి. కొత్త బాసును మచ్చిక చేసుకుని ఇదే ఆఫీసులో పెత్తనం చెలాయించాలని ఓ అధికారి ప్రయత్నాలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. మరోవైపు కలెక్టర్ సిబ్బందిలో ఓ ఇద్దరికీ కాల పరిమితి ముగిసినా ఇక్కడే పాతుకుపోయారనే విమర్శలు వినిపిస్తున్నాయి. సిబ్బందిలో కొందరు బాసు ఎటు వెళ్లిన ఆ కార్యక్రమాల్లో చేయి చాస్తూ, ఎడాపెడా వసూళ్లకు పాల్పడుతూ బాసు పరువు తీసేలా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు గుప్పుమంటున్నాయి. తన ఆఫీసులోనే అనేక అవకతవకలు, అవినీతి, ఆరోపణలు ఉన్నాయనే విషయాలను కొత్త బాసు గ్రహించి, అధికారులు, సిబ్బందిని క్రమశిక్షణలో పెడతారా..? లేక వారికి స్వేచ్ఛ స్వతంత్రాన్ని ఇచ్చి కొత్త పోస్టుతోనే అపకీర్తి మూటకట్టుకుంటారా అనే విషయాలపై జిల్లాలో మల్లగుల్లాలు పడుతున్నారు. తమ ఆఫీసులో ప్రతిశాఖపై క్షుణ్ణంగా పరిశీలన చేస్తే అవకతవకలు బయటపడే అవకాశాలున్నట్లు స్థాని కులు చర్చించుకుంటున్నారు.**

**– జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి):**

- **కొత్త బాస్ కు సవాల్‌గా సమస్యలు..**
- **తన ఆఫీసులోనే కొంతమంది అవినీతి తిమింగలాలు..**
- **కొత్త బాస్ ను డమ్మీ చేసి పెత్తనం చెలాయించే పనిలో కొందరు..**
- **పీరియడ్ ముగిసినా పాతుకుపోయి ఉన్న ఇంకొందరు..**
- **ఎక్కడికెళ్లినా చేయి చాచడమే వారి పని..**

నల్లగొండ, వికారాబాద్ జిల్లాలో అడిషనల్ కలెక్టర్ గా పని చేసిన రాహుల్ శర్మ నూతనంగా ప్రమోషన్ పై జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు కలెక్టర్ గా బదిలీపై వచ్చారు. ఇక్కడ బాధ్యతలు చేపట్టి ఆదివారం నాటికి సరిగ్గా రెండు వారాలు అయింది. ఇప్పటివరకు బాగానే ఉన్నా, కలెక్టర్ తరువాత స్థాయిలో ఉన్న ఓ అధికారి పెత్తనం చెలాయిస్తున్నట్లు తెలుస్తుంది. గతంలో ఇలాంటి పెత్తనం చెలాయించి అవినీతి పనులకు పాల్పడిన అధికారిణికి ఏసీబీ అధికారులు వలవేసినా, చివరి నిమిషంలో అదృష్టవశాత్తు తప్పించుకోగలిగింది. అప్పట్లో ఈ విషయం సంచలనంగా మారింది. అయినప్పటికీ కలెక్టర్ కార్యాలయంలో కొంతమంది అధికారులు అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### ముందు మెప్పులు.. వెనుక తప్పులు..

కలెక్టర్ కార్యాలయంలో ఓ అధికారి వెనుక ఎన్ని తప్పులున్నా.. కలెక్టర్ ముందు మెప్పు పొందేందుకు తహతహలాడుతున్నాడని అదే కార్యాలయంలోని విశ్వాసనీయ వర్గాలు తెలిపాయి. గతంలోను ఏదైనా మీటింగ్ లలో కలెక్టర్ ఉండగానే అధికారులను అవహేళన చేసి మాట్లాడుతూ కలెక్టర్ మెప్పు పొందేలా తాపత్రయ పడేవారని, అందుకే కొంతమంది అధికారులు ముద్దుగా 'పుల్లారావు' అనే పేరు పెట్టుకుని తెరవెనుక పిలుచుకుంటున్నట్లు తెలిసింది. ఇప్పుడు వచ్చిన కొత్త కలెక్టర్ కు జిల్లా మీద అవగాహన లేదని భావించి సదరు కార్యాలయంలోని ద్వితీయశ్రేణి అధికారి తనకు జిల్లాపై పూర్తి అవగాహన ఉందని పెత్తనం చెలాయించే ప్రయత్నాలు జరుగుతున్నట్లు ఆ కార్యాలయంలోని కొంతమంది చెప్పుకుంటూ మండి పడుతున్నారు. ప్రతీ విషయంలో జోక్యం చేసుకుని కలెక్టర్ కు సలహాలు సూచనలు ఇస్తూ, తప్పుదోవ పట్టించే పని చేస్తున్నాడనే విమర్శలు వినవస్తున్నాయి. సదరు అధికారి రెండు నెలల్లో రిటైర్మెంట్ ఉన్నప్పటికీ, ఉన్నన్ని రోజులు తన పెత్తనం కొనసాగాలని, అదేవిధంగా తన పదవి కాలం పొడిగించుకోవడానికి తపన పడుతున్నాడని కొంత మంది లోలోన గుసగుసలాడుతున్నారు. ఎలాగైనా కొత్త కలెక్టర్ వద్ద మంచి పేరు తెచ్చుకునేందుకు తపనపడుతూ, జిల్లా లో ఉన్న రైస్ మిల్లర్స్, గోదావరి ఇసుక రీచ్ లతో వచ్చే తెరచాటు ఆర్థిక వనరులను ఎలా సద్వినియోగం చేసుకోవాలనే విషయాలపై జిల్లా కలెక్టర్ ను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నట్లు కూడా తెలుస్తుంది. ఇలాంటి అడ్డదారులతోనే తన సొంత గ్రామంలో ఆయిల్ పామ్ తోటలను విస్తరింపజేయడం, హైదరాబాద్ లో అపార్టుమెంట్లు విస్తరించడం జరుగుతుందని విశ్వాసనీయ వర్గాల ద్వారా తెలిసింది.

### తొలగని సిబ్బంది.. ఆగని ఆగడాలు..

కలెక్టర్ సిబ్బందిలో ఓ ఇద్దరు పీరియడ్ ముగిసినా బదిలీ కావడంలేదని, కలెక్టర్ వెంట ఏ కార్యక్రమానికి వెళ్లినా వారు చేయి చాచడం మాత్రం ఆగడం లేదనే విమర్శలు వినవస్తున్నాయి. కలెక్టర్ కు ఇద్దరు గన్ మెన్ లు ఇద్దరు దఫెదార్ లు ఉంటారు. కాగా రెండు సంవత్సరాల కోసారి వారిని మారుస్తారు. కాని ఒక గన్ మెన్ ఏకంగా 5 సంవత్సరాల నుండి పాతుకుపోయాడు. ఒక థఫెదారు రెండున్నర సంవత్సరాల నుండి ఇక్కడే కొలువులో ఉన్నట్లు సమాచారం. మిగతా 2లో..

# గంజాయి తరలిస్తున్న
# యువకుడి అరెస్ట్

- **గంజాయి ఉపయోగించడం చట్టరీత్యా నేరం**
- **వెంకటాపూర్ ఎస్ఐ జక్కుల సతీష్**

**వేంకటాపూర్(రామప్ప)జూన్30( జనం సాక్షి):** గంజాయి అమ్మిన, కొన్న చట్టరీత్యా నేరమని వెంకటాపూర్ ఎస్ఐ జక్కుల సతీష్ అన్నారు. జిల్లా ఎస్పీ శభరిష్ ఆదేశాల మేరకు ఆదివారం మండల కేంద్రం లోని తాళ్లపాడు సెంటర్ లో ఎస్ ఐ జక్కుల సతీష్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది ముమ్మరంగా వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ క్రమంలో వెంకటాపూర్ మండలం నారాయణగిరి పల్లి గ్రామానికి చెందిన ఓ యువకుడు సుమారు మధ్యాహ్నం 11గంటల నుండి 12గంటల సమయం లో ద్విచక్ర వాహనం (పల్సర్ ) బండి పై వెళ్తుర్లపల్లి గ్రామానికి వెళ్తున్న క్రమంలో పట్టుపడ్డాడు. సదురు యువకుడిని విచారించగా నారాయణగిరిపల్లి గ్రామానికి చెందిన యువకుడు భీజాపూరు నుండి గంజాయి ని తీసుకొని వస్తున్నట్లు తెలిందని ఎస్ఐ సతీష్ తెలిపారు. కాగా సదురు యువకుడి వద్ద లభ్యం అయినా గంజాయి ని స్వాదినం చేసుకోవడం తో పాటు అతని పై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ జక్కుల సతీష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ సతీష్ మాట్లాడుతూ గంజాయి అమ్మిన, కొన్న చట్టరీత్యా నేరమని అన్నారు. గ్రామాల్లో ఎవరైనా కొత్త వ్యక్తులు కనిపించిన,గంజాయి అమ్మిన వెంటనే పోలీస్ లకి సమాచారం ఇవ్వాలని కోరారు.

# 'రైతు భరోసా'పై అభిప్రాయ సేకరణ

**డోర్నకల్ /సీరోల్, జూన్ 30 (జనంసాక్షి) :** దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్రంలో గత ప్రభుత్వం తీసుకువచ్చిన రైతుబంధు ఎంత చర్చనీయాంశమైందో ఈ పథకం అర్హులైన రైతులకంటే అనర్హులకే అత్యధికంగా ఉపయోగపడిందన్నా విమర్శలు వెలువెత్తాయి. ప్రధానంగా బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో వందల ఎకరాల భూములకు, గుట్టలకు, రాళ్లు, రప్పలకు, ఇటుక బట్టీలు ఉన్న స్థలాలకు, రియల్ ఎస్టేట్ వెంచర్లకు, జాతీయ రహదారులకు ఇచ్చిన భూములకు, కాల్వలకు రైతుబంధ కింద సాయం అందడంతో రైతుల నుంచి వ్యతిరేకత వచ్చింది. ఈ పథకంలో మార్పులు తెచ్చి రైతు భరోసా పేరుతో పెట్టుబడి సాయం అందించాలని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల దగ్గర నుండి రైతుబంధు పథకం పై సలహాలు సూచనలు తీసుకోవాలని ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆదివారం సీరోల్ మండలం మన్నెగూడెం గ్రామంలోని రైతు వేదికలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక



జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. అర్హులైన వారికి రైతుబంధు పథకం అమలు చేయాలని అన్నదాతలు సూచించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ... పంటలు సాగు చేసే రైతులుకు మాత్రమే పథకం అమలు చేయాలని కోరారు. 5 ఎకరాలు లోపు సీలింగ్ విధించి రైతు భరోసా ఇవ్వాలని కొందరు, 10 ఎకరాలు ఇవ్వాలని మరికొందరు, గుట్టలు, ఎస్సారెస్పీ భూములు ఇవ్వొద్దని ఇంకొందరు తమ అభిప్రాయాలను వెల్లడించారు. అనంతరం ఏడిఏ శోభన్ బాబు మాట్లాడుతూ రైతులను సేకరించిన అభిప్రాయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు కొండపల్లి సీతారాంరెడ్డి, డోర్నకల్ మండల వ్యవసాయ అధికారి మురళీమోహన్, పిఎసిఎస్ సీఈవో రౌతు సతీష్, అసిస్టెంట్ రిజిస్టర్ శ్రీనివాస్ బాబు, మన్నెగూడెం ఎంపీటీసీ కొండపల్లి విజయపాల్ రెడ్డి, ఎంపీటీసీ నంజల నాగమణిమధుసూదన్ రావు,వ్యవసాయ విస్తరణ అధికారి కోరె సుప్రజ, ఏఈఓ లు కర్ణ, కాకర్ల అవినాష్, పిఎసిఎస్ డైరెక్టర్ మోటామర్రి రామారావు, వివిధ గ్రామాల రైతులు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి తహసీల్దార్ కార్యాలయాల్లో ప్రజావాణి

● జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి):** నేటి(సోమవారం) నుండి జిల్లాలోని అన్ని తహసిల్దార్ కార్యాలయాల్లో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ప్రజలు ఆయా మండలానికి సంబంధించిన సమస్యలను సంబంధిత తహసిల్దార్ కు దరఖాస్తు రూపంలో అందజేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఈ మేరకు ఆదివారం వారు మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారంలో ధరణిలో ఏ మాడ్యూల్ పై ప్రజలు దరఖాస్తు చేయాలనే అంశంపై తహసీల్దార్ కార్యాలయంలోని హెల్ప్ డెస్క్ ల్లోను, మీ సేవా కేంద్రాల్లోను ప్రజలకు తెలిసే విధంగా స్పష్టంగా తెలుగులో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదుల పరిష్కారానికి తహసీల్దారులు తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మండల స్థాయిలో దరఖాస్తు పరిష్కారం కానీ పక్షంలో మాత్రమే కలెక్టరేట్ లో నిర్వహించే ప్రజావాణికి రావాలని ప్రజలకు సూచించారు. ప్రజలు సుదూర ప్రాంతాల నుండి జిల్లా కేంద్రానికి ప్రజావాణిలో దరఖాస్తులు ఇవ్వడానికి వస్తున్నారని, పరిపాలన ప్రజలకు చేరువ చేయాలనే సంకల్పంతో తహసీల్దార్ కార్యాలయాల్లో ప్రజావాణి నిర్వహించాలని ఆదేశించినట్లు తెలిపారు. మండలస్థాయిలో ప్రజావాణి నిర్వహించడం వల్ల ప్రజలకు దూర భారంతో పాటు, వ్యయ ప్రయాసాలు తగ్గనున్నాయని పేర్కొన్నారు. ఉదయం 10.30 గంటలకు అన్ని తహసీల్దార్ కార్యాలయాల్లోను, కలెక్టరేట్ నందు ప్రజావాణి ప్రారంభం అవుతుందని, అధికారులు నిర్దేశించిన సమయంలోగా ప్రజావాణికి హాజరు కావాలని కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు.

## నేడు ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

● జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



**ములుగు ప్రతినిధి, జూన్ 30(జనంసాక్షి) :** ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని కలెక్టరేట్ సమావేశ మందిరం లో నిర్వహించనున్నామని జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్, ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారం కోసం ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో కోరారు. ఈ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా అధికారులు, 9 మండలాల తహసీల్దార్లు, ఎంపిడిఓ లు, ఎంపిఓ లు తప్పకుండా హజరు కావాల్సిందిగా ఆయన ఆదేశించారు.

## సాదాసీదాగా సర్వసభ్య సమావేశం..



**బేల, జూన్ 30 (జనం సాక్షి) :** ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే మండల సర్వసభ్య సమావేశం ఆదివారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ వనిత గంబీర్ ఠాక్రే అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు తమ ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. ఈ సమావేశంతో ప్రజా ప్రతినిధుల పదవీకాలం ముగియడంతో శాలువా కప్పి సన్మానించారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ అక్షిత సతీష్ పవర్, ఎంపీడీఓ మహేందర్ కుమార్,మండల ప్రత్యేక అధికారి శంకర్, మండల కో ఆప్షన్ మెంబెర్ తన్వీర్ ఖాన్, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ రాథోడ్ రమేష్ అంతిమయాత్రలో ఎంపీ, ఎమ్మెల్యేలు



**నెరడిగొండ జూన్30(జనంసాక్షి) :** మాజీ ఎంపీ రాథోడ్ రమేష్ శారీరకంగా మాతో లేకపోయినా గొప్ప నాయకుడిగా మా హృదయాల్లో ఎల్లప్పుడూ మాతో ఉంటారని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ అన్నారు.ఆదివారం రోజున ఎంపి ఎమ్మెల్యేలు ఆయా రాజకీయ నేతలతో కలిసి అంతిమయాత్రలో పాల్గొని రాథోడ్ రమేష్ అమర్ రహే అంటూ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ వీడ్కోలు పలికారు. ఆదిలాబాద్ మాజీ పార్లమెంటు సభ్యులు స్వర్గీయ రాథోడ్ రమేష్ అకాల మరణం చాలా బాధకరం.శనివారం అనారోగ్యంతో స్వర్గస్తులైన మాజీ పార్లమెంటు సభ్యులు రాథోడ్ రమేష్ అంతక్రియాలు ఉట్నూర్ లో జరగగా ముందుగా తన మృతదేహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ప్రముఖ నేతలతో కలిసి అంతిమయాత్రలో పాల్గొని కన్నీటి వీడ్కోలు పలికారు.ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ రాథోడ్ రమేష్ లేరన్న వార్త జీర్ణించుకోలేనిదని ఆదిలాబాద్ జిల్లా ఒక గొప్ప నాయకుణ్ణి కోల్పోయమని,రాథోడ్ రమేష్ శారీరకంగా మాతో లేకపోయినా గొప్ప నాయకుడిగా ప్రజల హృదయాల్లో ఎప్పుడూ నిలిచే ఉంటారని అన్నారు.ఈ సందర్భంగా ఆయన పలు పదవుల్లో జిల్లాకు చేసిన సేవలను స్మరించుకున్నారు.అంతిమయాత్రలో జిల్లా ఎంపీ ఎమ్మెల్యేలు రాజకీయ నేతలు అధికారులు అనాధికారులు బంధువులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**మల్హర్, జూన్ 30(జనంసాక్షి) :** మండల కేంద్రమైన తాడి చర్ల గ్రామం లోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల లో 1985-1986 సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థిని,విద్యార్థులు దాదాపు 39సంవత్సరాల తర్వాత గెట్ టు గెదర్ ప్రోగ్రాం ద్వారా ఆది వారం రోజున తాడి చర్ల లోని హై స్కూల్ నందు కలుసుకున్నారు. ఈ సందర్బంగా వారికీ విద్యా చెప్పిన గురువులను సన్మానం చేశారు.ప్రతి ఒక్కరు ఒకరిని ఒకరు పరిచయం చేసుకొని చిన్న నాటి సన్నివేశాలు గుర్తు చేసుకున్నారు. వారి స్థితి గతులను చర్చించుకున్నారు. వారి పిల్లల విద్యాభ్యాసం గురించి చెప్పుకున్నారు. నాటి చిన్ననాటి మిత్రులు నేడు నాలుగు పదులు దాటినా మిత్రులు అయినారు.అందరు చాలా సంతోషంగా గడిపారు. అంతే బాధ తో ఒకరికి ఒకరు వీడ్కోలు తెలుపుకుంటూ మళ్ళీ ఒకసారి కలవాలి అని నిర్ణయం తీసుకున్నారు.

## కొత్త పోస్టు.. కొత్త జిల్లా.. పాలనపై పట్టు బిగించేనా..?

ఇక కలెక్టర్ ఎక్కడైనా కార్యక్రమానికి హాజరైతే చాలు, సదరు గన్ మెన్ లేదా దఫెదార్ లు చాటుమార్గాన తమ ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తారని, దీంతో వారి సెల్ ఫోన్ లకు ఫోన్ పే ద్వారా చెల్లింపులు జరుగుతున్నట్లు ఆరోపణలు వినవస్తున్నాయి. తన కార్యాలయంలోనే ఇలాంటి సమస్యలు ఉత్పన్నమవుతున్న పరిస్థితులలో మరి కార్యాలయ అధికారులు, సిబ్బందిపై కలెక్టర్ కొరడా ఝుళిపించి క్రమశిక్షణలో పెడతారా.. లేక మరేదైనా చర్యలు చేపడుతారా వేచి చూడాల్సిందే..

## రేణుకా ఎల్లమ్మ ఆలయంలో చోరీ



**ఖానాపూర్ రూరల్ 30 జూన్ (జనం సాక్షి):** ఖానాపూర్ మండలం దీలవార్పూర్ గ్రామంలోని రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో శనివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు దొంగ తనానికి పాల్పడి ఆలయంలోని హుండీ లోని పది వేల నగదు అమ్మవారి పుస్తెలు,వెండి కిరిటాలు,అమ్మవారి ముక్కెర మొత్తం విలువ 65 వేలు ఉంటాయని .అరెల్ల శ్రీనివాస్ గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏ ఎస్సై శ్రీనివాస్ వర్మ తెలిపారు.

## వివిధ శాఖల పనితీరుపై మండిపడ్డ ఎంపీటీసీలు

**స్టేషన్ ఘన్పూర్ , జూన్ 30 , (జనం సాక్షి ) :** మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం సమా వేశ హాల్లో ఆదివారం మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ కందుల రేఖ అధ్యక్షతనజరిగింది.ఈసందర్భం గా ఎక్సైజ్,ఐసిడిఎస్ శాఖల పనితీరుపై మండల సర్వ సభ్యసమావేశంలో ఎంపీటీసీ సభ్యులు మండిపడ్డారు. మూడు నెలలకు ఒకసారి నిర్వహించే మండల సభలో మహిళా స్త్రీ శిశు సంక్షేమ శాఖ(ఐసిడిఎస్) పై సమీక్షిం చేందుకు సిడిపిఓ కు బదులు మరో అధికారిణి ని పంపడం పట్ల సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. అనంతరం ఎక్సైజ్ శాఖ పనితీరును గ్రామాల్లో గుడుం బాలేదని కానిస్టేబుల్ వివరిస్తుండగా,గుడుంబ అమ్మ కం దారుల నుండి, బెల్ట్ షాపుల నిర్వహణదారుల నుండి నెలవారీగా మామూల్లు తీసుకుంటున్నారని ఎంపీటీసీ సభ్యులు ధ్వజమెత్తారు. విచ్చలవిడిగా బెల్ట్ షాపులు, గుడుంబా అమ్మకాలు జరుగుతున్న ఎక్సైజ్ శాఖ సిబ్బంది మామూళ్ల మత్తులో మునిగి తేలుతు న్నారని ధ్వజమెత్తారు. సర్వసభ్య సమావేశానికి రావ లసిన సీఐ, ఎస్సైలు ఎక్కడున్నారని కానిస్టేబుల్ ను నిలదీశారు.అదేవిధంగా సభ్యులనుఉద్దేశించి వరంగల్ 1డిపో మేనేజర్ మాట్లాడుతుండగా కొత్తపల్లి, తాటికొం డకు బస్సు నడపాలని విజ్ఞప్తి చేశారు.డీలక్స్ బస్సులు డివిజన్ కేంద్రంలో ఆపాలని కోరారు. అనంతరం ఆరో గ్య, వ్యవసాయ,రెవెన్యూ,ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్, వివిధ శాఖల పనితీరును సమీక్షించారు.ఈ మండల సమావేశంలో వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి, ఎంపీఓ సుధీర్, డాక్టర్లు జ్యోతి, ప్రియాంక వరంగల్ 1 డిపోమేనేజర్ మోహన్ రావు,అధికారులు చంద్రకుమా ర్, యాసర్, రవీందర్ రెడ్డి, విజయ్ కుమార్, చంద్రమో హన్, ప్రేమయ్య వివిధశాఖల అధికారులు,ప్రజా ప్రతిని ధులు పాల్గొన్నారు.

## ఘనంగా ముంబై మాత ఆలయంలో బోనాల పండుగ



**భైంసా జూన్ 30 (జనంసాక్షి) :** నిర్మల్ జిల్లా భైంసాపట్టణంలో ఆదివారం గోశాలలో నిర్మించిన ముంబై మాత దేవాలయంలో అహిర్ యాదవ్ ఆధ్వర్యంలో బోనాల పండగను ఘనంగా జరుపుకున్నారు. సంప్రదాయ వాయిద్యాల నడుమ డప్పు వాయిద్యాలతో భజన కీర్తనలు ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి మేకలను బలి ఇచ్చారు. వర్షాలు బాగా కురిసి పంటలు పండాలని బాగా పాడి పరిశ్రమ అభివృద్ధి పండాలని ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని మొక్కుకున్నట్లు గ్రామస్థులు తెలిపారు ఈ కార్యక్రమంలో అహిర్ యాదవ్ పెద్దలు యువకులు మహిళలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు

# ఎమ్మెల్యే శ్రీహరిని, ఎంపీ కావ్యను కలిసిన తాటికొండ కాంగ్రెస్ నాయకులు





**స్టేషన్ ఘన్పూర్ , జూన్ 30 (జనం సాక్షి) :** హనుమకొండలోని క్యాంపు కార్యాలయంలో స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్యను కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకుడు బేతి జయపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మండ లంలోని తాటికొండ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే కడియం శ్రీహరిని,ఎంపీ డాక్టర్ కడియం కావ్యని ఆదివారంరోజు న మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా బేతి జయపాల్ రెడ్డి మాట్లాడుతూ మొన్న జరిగిన ఎంపీ ఎన్నికల్లో డాక్టర్ కడియం కావ్యను వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిగా సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించడం జరిగిందని అన్నారు. ఈ విషయంలో గతంలో సీనియర్ కాంగ్రెస్ కార్యకర్తలు అందరంకలిసి భారీ మెజారిటీ తాటికొండ నుండి ఇస్తా మని మాట ఇవ్వడం జరిగిందని,అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశంసారం, రేవంత్ రెడ్డి ఆదేశంసారం తాటికొండ నుండి తాటికొండ గ్రామం నుండి అధిక మెజారిటీ ఇవ్వడం జరిగిందన్నారు. రాను న్న రోజులలో తాటికొండ గ్రామంలో ఉన్న ప్రజలందరికీ ప్రభుత్వం ద్వారా వచ్చే సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా అందరికీ అందేలా చూస్తామని అన్నారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ కడియం కావ్య మాకు అన్ని విధాల సహకరించి గ్రామాన్ని అభివృద్ధి చేయాల ని కోరడం జరిగిందన్నారు. వచ్చే సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికల్లో కూడా కడియం శ్రీహరి ఆదేశాను సారం కాంగ్రెస్ పార్టీగెలుపుకి కృషి చేస్తామని అన్నారు. మండల కేంద్రం నుండి జిట్టగూడెం వరకు తాటికొండ రోడ్డును బాగు చేయించాలని, తాటికొండ నుండి జీబి తండా మీదుగా అశ్వరావు పెల్లి వరకు రోడ్డు వేయించాలని, తాటికొండ నుండి కృష్ణాజి గూడెం క్రాస్ వరకు రోడ్డు వేయించాలని, గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్లు, రేషన్ కార్డులు తదితర సమస్యలు ఎమ్మెల్యే కడియం శ్రీహరిని ,ఎంపీ కావ్యను కోరడం జరిగిందని, వారు సానుకూలంగా స్పందించి త్వరలోనే సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని బేతి జయపాల్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఏసీస్ చైర్మన్ దూదిపాల నరేందర్ రెడ్డి,మాజీసర్పంచ్ మార్క రాజమ్మ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ వాంకుడోత్ హరిచం ద్రు,నాయకులు మరపాక శ్రీనివాస్, ఓబీసీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి చల్ల తిరుపతి,భూక్య బద్రునాయక్, నలిమేల ఏలియ, తాటికాయల రాజు, రొయ్యల దుమయ్య, చంద్రు, పండుగ నర్సయ్య, మారపాక ఎల్ల య్య, మరపాక సుధాకర్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి మోసిన్ అలి, ఎండి హరఫత్, ఎండి సఫజర్, ఎండి హామీర్, మారపాక బుచ్చయ్య,మారపాక కోము రయ్య, మారపాక యాదగిరి, దేవయ్య, తాటికాయల మల్లయ్య, మారపాక యాదగిరి, వాంకోడత్ రాజు, వాంకుడోతూ బికోజీ, మన్యాల చెంద్రయ్య, మారపాక బుచ్చయ్య,మారపాక పూరషోత్తం, సంపంగి సారయ్య, మారపాక బుచ్చయ్య, వాండోతు నందు, వంకుడోతూ రేఖ్య, ఎల్లయ్య, యాదగిరి, మల్లేష్, కొమురయ్య, చంద్రు నాయక్, మరపాక వెంకటస్వామి, నలిమేల కృష్ణ, భూక్యా తుక్యా, మరపాక విజయ్, మరపాక యాకయ్య, రాజారాపు మల్లేశం, యూత్ కాంగ్రెస్ మం డల వర్కింగ్ ప్రేజిరెంట్ మారపాక వసంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**స్టేషన్ ఘన్పూర్, జూన్ 30 (జనం సాక్షి) :** చిల్పూర్ మండలం లోని శ్రీపతిపల్లి గ్రామంలో,1నుండి 10వ తరగతి వరకు చదువుకున్న 2013-14 సంవత్స రం లో,10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు.10 సంవత్సరాల క్రితం కలుసుకున్న తీపి జ్ఞానపాకాలను నేమరు వేసుకున్నారు. ఒకరికొకరు ఆప్యాయంగా పలకరించు కుంటూ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయలను పిలుచుకొని వారిఆశీర్వాదం తీసుకొని ఉపాధ్యాయులను శాలువా లతో ఘనంగా సన్మానించారు. విద్య బుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు రవీందర్ రెడ్డి,ప్రతాప్ రెడ్డి, జ్యోతి, భాగ్యవతి, సుచరిత, కిషన్ రెడ్డి,సుగనాకర్ రెడ్డి, కళ్యాణి, దిలీప్ తదితర ఉపాధ్యాయలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో, కర్ణాకర్, ప్రవీణ్,సంబరాజ్, నవీన్, రాజేష్, యాదగిరి, తిరుపతి, రంజిత్, తదితర విద్యా ర్థులు పాల్గొన్నారు.

# గ్రామీణ వికాస్ బ్యాంకు ఫీల్డ్ ఆఫిషర్ బదిలీ



**నూగూర్ వెంకటాపురం జూన్ 30(జనం సాక్షి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో ని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ ఫీల్డ్ ఆఫిషర్ బదిలీ పై బ్యాంకు సిబ్బంది అంత సన్మాన కార్యక్రమం చేశారు. వెంకటాపురం మండలంలో ఫీల్డ్ ఆఫిషర్ గా మూడు సంవత్సరాలు సేవలు అందించారని అన్నారు.డ్వాక్రా రుణాలు, క్రాప్ రుణాలు, ఇలాంటి ఎన్నో సేవలు ప్రజల కు అందించారని కొనియాడారు.ప్రతి గ్రామం లో ప్రజల తో సంబంధాలు పెంచుకొని మంచి పేరు తెచ్చుకొని శనివారం వేరే ప్రాంతానికి బదిలీ అయ్యారని,ఎపిజివిబి స్టాఫ్, బ్యాంక్ సీఎస్పీ, ఐకేపీ, విఓస్ సిబ్బంది సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వికాస్ బ్యాంకు మేనేజర్ సతీష్, బ్యాంకు క్యాషియర్ రాజేష్, అటెండర్ చంద్రం, సీఎస్పీ ప్రశాంత్ , విఓస్ స్వరూప , పుష్ప, రామకృష్ణ, ఐకెపి సిబ్బంది పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

- **ఆరోగ్య రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలి**
- **డిపిఓ హరిప్రసాద్**



**డోర్నకల్,జూన్ 28 (జనం సాక్షి) :** ఆరోగ్య రహిత గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దడమే ప్రధాన లక్ష్యమని అధికారులు ప్రత్యేక కృషి చేయాలని జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్ సూచించారు. శుక్రవారం డోర్నకల్ మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఎంపీడీవో ధరావత్ శ్రీనివాసరావు, ఎంపీఓ మున్వర్ బేగ్, మండల స్పెషల్ ఆఫీసర్ నరసింహమూర్తి,పలు అధికారులు మాట్లాడుతూ వర్షాకాలం మొదలైనందున గ్రామపంచాయతీలో ఎక్కడ కూడా జ్వరాలు, అంటు వ్యాధులు ప్రబాలకుండా గ్రామలో ఉండే అధికారులు కలిసి పనిచేస్తూ నివారణకు కృషి చేయాలని సూచించారు. పీహెచ్సీలో మందులు,టెస్టింగ్ కిట్లు, అధికారులు అందుబాటులో ఉండి వచ్చే రోజులకు వైద్య సేవలు అందించి ఓపి శాతం పెంచుతామని మెడికల్ ఆఫీసర్ సాద్విజ అన్నారు. వర్షాకాలంలో ఎక్కువగా డెంగ్యూ, మలేరియా, చికెన్ గునియా, విష జ్వరాలు ప్రబలకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. తాగునీరు, వర్షాపు మురుగునీరు కలుషితం కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని సూచించారు. అదేవిధంగా గ్రామంలో ప్రత్యేకంగా వారానికి రెండు రోజులు మంగళవారం, శుక్రవారం సీజనల్ వ్యాధుల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల హార్టికల్చర్ అధికారి అనిత శ్రీ, మిషన్ భగీరథ ఏఈ అరుణ, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎమ్ లు,ఆశ వర్కర్లు, వివిధ శాఖల స్పెషల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

- **డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్యే జిఎస్సార్,డాక్టర్ ఏకు నవీన్**



**టేకుమట్ల, జూన్ 30 (జనంసాక్షి) :** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కొందరు వాడే కాదని అందరు వాడని భూపాలపల్లి శాసనసభ్య గండ్ర సత్యనారాయణ రావు. హనుమకొండ లావణ్య పిల్లల ఆసుపత్రి వైద్యులు ఏకు నవీన్ ఆదివారం అన్నారు. లావణ్య పిల్లల ఆసుపత్రి వైద్యులు డాక్టర్ ఏకు నవీన్ వారి తండ్రి కీర్తిశేషులు ఏకు మల్లేష్ జ్ఞాపకార్థం టేకుమట్ల మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నూతన విగ్రహాన్ని భూపాలపల్లి శాసనసభ్యులు సత్యనారాయణ రావు. లావణ్య పిల్లల ఆసుపత్రి వైద్యులు ఏకు నవీన్ రిబ్బన్ కట్ చేసి విగ్రహావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తన చిన్న వయసులోనే అనేక ఆటుపోటులను ఎదుర్కొంటూ విద్యను అభ్యసించాడని, ఆయన ఆశయాలను ఆలోచనలను ప్రతి ఒక్కరు తూచా తప్పకుండా పాటించాలని వారు అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని భూపాలపల్లి శాసనసభ్యులు సత్యనారాయణ రావు పేర్కొన్నారు. డాక్టర్ ఏకు నవీన్ భారత రాజ్యాంగం ద్వారా కల్పించిన రిజర్వేషన్ వినియోగించుకుని డాక్టర్ గా ఎందరో పేద ప్రజలకు తమ సేవలు అందిస్తున్నారని, డాక్టర్ నవీన్ తన తండ్రి ఎక్కు మల్లేష్ జ్ఞాపకార్థం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసి ఆవిష్కరించడం గర్వించదగ్గ విషయమని భూపాలపల్లి శాసనసభ్యులు సత్యనారాయణరావు అన్నారు.ఈ కార్యక్రమంలో టేకుమట్ల జడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రఘునాథపల్లి మండలాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుదాం

- **ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**రఘునాథపాలెం, జూన్ 30 (జనంసాక్షి) :** రఘునాథపల్లి మండల కేంద్రంలోని ఎంపీడివో కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా వన మహొత్సవం కార్యక్రమంలో భాగంగా మండల ప్రజా ప్రతినిధులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశం లో ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో రఘునాథపల్లి మండలాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకుందామని అన్నారు. ఎంపిటిసిల పదవి కాలం అయిపోయిందని ఎవరు బాధపడకండి, నిరుత్సాహ పడకండి అని అన్నారు. ప్రజల మధ్య ఉండే వాళ్ళు, ప్రజా సమస్యల గురించి ఆలోచించే వాళ్ళు తప్పకుండ మళ్ళీ ఎన్నికవుతారు. పని చేయాలనే రాజకీయ నాయకులకు పదవి విరమణ అనేది ఉండదని అన్నారు. దానికి ఉదాహరణ నేనే నని 15సంవత్సరాల తర్వాత మళ్ళీ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాను. మంచి తనం, నీతి నిజాయితీల వాళ్లే మనల్ని మళ్ళీ గెలిపిస్తాయి. రఘునాథగపల్లి మండలంలో తండాలు ఎక్కువగా ఉన్నాయి. తండాలన్నింటికి రోడ్లు మంజూరు చేసుకున్నాం అని తెలిపారు.



## అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యాన్ని పట్టివేత

**మహదేవపూర్ జూన్ 30 (జనం సాక్షి ).**అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యాన్ని మహ దేవపూర్ లో పట్టుకున్న పోలీసులు. ఎస్సై పవన్ కుమార్ తెలిపిన కథనం ప్రకారం మహ దేవపూర్ ప్రధాన రహదారిపై వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న క్రమంలో భూపాల్ పల్లికి చెందిన పొన్న శ్రీనివాస్ కొన్న రాజేష్ ఓమ్ని వాహనములు పిడియస్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తుండగ బియ్యాన్ని స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్కు తరలించి నిందితులపై 6a కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు ఎస్సై పవన్ కుమార్ తెలిపారు.

## విశ్వకర్మ యువజన సంఘం మండల అధ్యక్షులు

## పోలోజు భీష్మ



**దంతాలపల్లి జూన్ 30(జనం సాక్షి)**విశ్వకర్మ యువజన సంఘం మండల అధ్యక్షులుగా మండలంలోని పెద్ద ముప్పారం గ్రామానికి చెందిన పోలోజు భీష్మ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు విశ్వకర్మ నాలెడ్జి సెంటర్ జాతీయ అధ్యక్షులు శివ రామ్ ఆదివారం ఈ సందర్భంగా మండల సంఘం అధ్యక్షులు పోలోజు భీష్మ మాట్లాడుతూ నిరం తరం సంఘ అభివృద్ధికి నా వంతు కృషిగా పనిచేసి సంగం అభివృద్ధికి సహకరిస్తానని వారు నాపై నమ్మకంతో ఈ బాధ్యతని అప్పగించినందుకు మండల ప్రజలకు జిల్లా రాష్ట్ర నాయకులకు, కృతజ్ఞతలు తెలిపారు.

## పటిష్టమైన స్థితిలో వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్

- బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు
- కె ఆర్ గార్డెన్లో అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్వార్షికోత్సవం




**వరంగల్ ఈస్ట్, జూన్ 30 (జనం సాక్షి)** అత్యంత ప్రతిష్టమైన స్థితిలో వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ ఉన్నట్లు బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు అన్నారు ఆదివారం వరంగల్ దేశాయిపేట రోడ్ లోని కేఆర్ గార్డెన్ లో దిగ్విజయంగా 27 వార్షిక మహాజన సభలను పూర్తి చేసుకొని 28వ మహాజన సభను జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగాగడచిన 2023-24 ఆర్థిక సంవత్సరము ప్రగతి- ఆడిట్ పరిశీలన- పురోభివృద్ధి సమీక్షించిన తరువా తబ్యాంకు పటిష్టమైన స్థితిలో ఉన్నదని తెలుపుటకు సంతోషిస్తున్నాము అని చైర్మన్ ప్రదీప్ రావు తెలిపారు ముఖ్య ంగా ఇటీవలి కాలంలో మన వరంగల్ శాఖ నూతన ప్రాంగ ణంలోకి మార్చుకోవడం ఆధునిక వసతుల ఏర్పాటుతో పాటు ప్రస్తుతమున్న ఏటీఎం లకు ఆధనంగా వరంగల్ శాఖ క్రింది అంతస్థులో 2 ఏటీఎం లను ఏర్పాటు చేసి వరంగల్ ఖాతాదారులకు కూడా బ్యాంకు ఏటీఎం సేవలను కల్పించ డమైనది. ఇట్టివాటితో కలిపి మొత్తం బ్యాంక ఆరు ఏటీఎం ద్వారా సేవలు అందించడం జరుగుచున్నది అన్నారు. బ్యాంకు హన్మకొండ ప్రాంతములో 3 శాఖలతో విరివిగా బ్యాంకింగ్ సేవలు అందిస్తూ అందరి మన్ననలు పొందుతున్నవి. దానిని దృష్టిలో పెట్టుకొని హన్మకొండలో మన బ్యాంకుకు స్వంత భవనము కొనుగోలు కాని, లేదా ఖాళీ స్థలము కాని కొనుటకు ఇటీవల సూపాలక వర్గం ఏకగ్రీవంగా తీర్మాణించి ఆదిశగా ముమ్మర ప్రయత్నాలు చేయడం జర్గుచున్నది గౌరవ వాటాదారులకు సవినయంగా తెలియజేసు కుం టున్నాము అని చైర్మన్ ప్రదీప్ రావు పేర్కొన్నారు 2023-24 ఆర్థిక సంజనకు మన బ్యాంక్ రూ? 191.72 కోట్ల డిపాజిట్ల సేకరణతో, రూ. 136.16 కోట్ల ఋణాల మంజరీతో మొత్తం రూ. 327.88 కోట్ల బిజినెస్ టర్నోవర్ కల్గియున్నది అన్నారుయధావిధంగా ఈ సంవత్సరము కూడా వాటాదారులకు 12% డివిడెండ్ను డిక్లేర్ చేస్తూ మా పాలకవర్గం చేసిన తీర్మాణమును మహాజన సభ ఆమోదిస్తుందని ఆశిస్తున్నాము అన్నారు ఈ సమావేశంలో ఎర్రబెల్లి ప్రదీప్ రావు చైర్మెన్, తోట జగన్నాథం వైస్ చైర్మెన్ మరియు బ్యాంక్ డైరెక్టర్లు: వేణు గోపాల్ ముందడా, కూరపాటి చంద్రమౌళి, తోట సంపత్ కుమార్, మహ్మద్ గౌసుద్దీన్,డా? వి. పవన్ కుమార్, బొమ్మినేని పాపిరెడ్డి, పొన్నా హరినాథ్, పోలెపాక రవికుమార్, బండారి భార్గవి, శ్రీమతి మంద స్వప్న, నామినేటెడ్ డైరెక్టర్లు: అప్పరాజు రాజేంద్ర కుమార్ (సి.ఎ), పుల్లూరు సుధాకర్ సభ్యులు పాల్గొన్నారు

## చిన్న మధ్య తరహా పరిశ్రమలను నెలకొల్పి

# యువతకు ఉపాధి కల్పించాలి

**ఉపముఖ్యమంత్రి విక్రమార్కను కోరిన వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేష్ కుమార్**



**బచ్చన్నపేట జూన్ 30 ( జనం సాక్షి)**రాష్ట్రంలో చిన్న మధ్యతర తరహా పరిశ్రవ ులను ఏర్పాట ుచేసి యువ తకు ఉపాధి కల్పిం చవలసి ందిగా వాస్విక్ ఫౌండే షన్ ఛైర్మెన్ నిడి గొండ నరేష్ కుమార్ తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్ర మార్కుని కో రారు. శనివారం మంత్రి నివాసంలో పలు రాష్ట్రాల పారిశ్రామిక వేత్తలతో ములకత్ కావడం జరిగిందని అనంతరం శాలువాతో మంత్రిని సన్మానించి పుష్పగుచ్ఛం అందించిన వివిధ రాష్ట్రాల పారిశ్రామిక వేత్తలందరిని పరిచయం చేస్తూ తెలంగాణ రాష్ట్రంలో నెలకొల్పవలసిన పరిశ్రమల గురుంచి,చిన్న మధ్యతరహా పరిశ్రమలకి అందించవలసిన తోడ్పాటు గూర్చి చర్చిస్తూ వీటి ద్వారా యువతకి ఉపాధి ఉద్యోగ అవకాశకల్పనకి పలు సూచనలు అందిస్తూ రాష్ట్రంలోని పలు అభివృద్ధి అంశాలపై కూలంకుషంగా చర్చించడం జరిగిందని నరేష్ కుమార్ అన్నారు.వాస్విక్ ఫౌండేషన్ ద్వారా చేపడుతున్న పలు సామాజిక సేవ కార్యక్ర మాలను ఉప ముఖ్యమంత్రి కి వివరించడం జరిగిందని తెలిపారు

## ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

### ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్



**మహదేవపూర్ జూన్ 30(జనంసాక్షి).**మహాదేవపూర్ మండల కేంద్రం లోని వివిధ గ్రామాల్లో ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలల తోపాటు జిల్లా పరిషత్ పాఠశాలలోను విద్య బోధించే ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఈ ప్రాంత ప్రజలు కూలీలుగా పని చేస్తూ తల్లితండ్రులు పిల్లలను సర్కారు పాఠశాలలో చేర్పించి ప్రభుత్వ ఉపాద ్యాయులపై నమ్మకం పెట్టుకోని ప్రభుత్వ పాఠశాలకు పంపిస్తున్న తండ్రి దండ్రుల పై భరోసా కల్పించి ఈ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యని అందించాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ ఆదివారం తమ ప్రకటనలో పేర్కొన్నారు .ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలకు డుమ్మా కొడితే చూస్తూ కోరుకునేది లేదని ఎంఈఓ పరిరక్షణ లేక గత సంవత్సరం విద్య చాలావరకు అందించకపోవడం ఉపాధ్యాయుల నుండి పర్యవేక్షణ లేకపోవడం ప్రభుత్వ బాధ్యతని ఇప్పటికైనా జరగబోవు విద్య సంవత్సరం పకడ్బందీగా పేద ప్రజలకు నాణ్యమైన విద్య అందని స్కూళ్లలో ప్రత్యక్షంగా ఎమ్మార్పీఎస్ బృందం పర్యటించి సంబంధిత ఉపాధ్యాయులపై పర్యవేక్షణ లోపం ఉంటే పై అధికారుల దృష్టికి తీసుకువెళ్తామని అలాగే విద్యార్థులకు న్యాయం జరిగే విధంగా ఎమ్మార్పీ ఎస్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు మేలు జరిగే విధంగా పనిచేస్తామని ఎమ్మా ర్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ అన్నారు.

## ఘనంగా దత్తసాయిద్వితీయ వార్షికోత్సవం

నిర్మల్ బ్యూరో, జూన్30,జనంసాక్షి,, పట్టణంలోని గండిరామన్న దత్తసాయి ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు.వేదపండితులు గురుమంచి చంద్రశేఖర శర్మ నేతృత్వంలో ఉదయం ఎనిమిది గంటల నుండి భగవత్ ప్రార్థన, గోపూజ,గణపతి పూజ, అఖండ దీపారాధన, అష్టోత్తర కలిశాభిషేకం, పూర్ణహుతి,హారతి, మంత్ర పుష్పం,తదితర పూజలు నిర్వహించారు.సాయి దీక్ష సేవ సమితి అధ్యక్షులు లక్కిడి జగన్మోహన్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహిం చారు.వందలాది మంది భక్తులు హాజరయ్యారు. అనంతరం భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.



## రైతు భరోసా రైతుబంధు పథకాలపై సలహాలు సూచనలు



**నెరడిగొండ జూన్30(జ నం సాక్షి)**రాష్ట్ర ప్రభుత్వం అ మలు చేస్తున్న రైతుబంధు రైతు భరోసా పథకాలను స ద్వినియోగం చేసుకోవాలని జిల్లా సహకార అధికారి బి మోహన్ అన్నారు. ఆది వారం రోజున మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవ సాయ సహకార సంఘము అధ్యక్షుడు సాబ్లే సంతోష్ ఆధ్వర్యంలో రైతువేదికలో రైతు భరోసా,రైతుబంధు పథకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై రైతుల యొక్క సలహాలు సూచనలు అడిగి తెలుసు కున్నారు.రైతుల అభిప్రాయాలు తెలుసుకొని పై అధికారులు పంపించడం జరిగిందని తెలిపారు.ఈ సమావేశానికి జిల్లా సహకార అధికారి బి మోహన్ ముజఫర్ హుసేన్ అడిట్ సూపిండట్, సహకార సంఘం అధ్యక్షులు సబ్లె కిషోర్ ఉప అధ్యక్షులు కాలాలి వెంకటరమణ సహకార సంఘం డైరెక్టర్ లు అనుపట్ల సంజీవ్ బన్సీ గోపీచంద్ సహకార సంఘం సీఈఓ బారే నాగభూషణం సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## ప్రధాని మాన్ కి బాత్ కార్యక్రమాన్ని

## వీక్షించిన బీజేపీ కార్యకర్తలు



**రేగొండ,(గోరి కొత్తపల్లి)జూన్ 30(జనం సాక్షి)**భారతీయ జన తా పార్టీ రేగొండ మండల అధ్యక్షుడు దాసరి తిరుపతి రెడ్డి,గోరికొత్త పల్లి మండల అధ్యక్షుడు సురుగురి రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం భారత ప్రధాన నరేంద్ర మోడీ చేపట్టిన మాన్ కి బాత్ కార్యక్ర మాన్ని ఆదివారం వీక్షించారు.ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ ప్రతి నెలలో చివరి ఆదివారం రోజున భారత ప్రధాని నరేంద్ర మోడీ దేశ ప్రజలను ఉద్దేశించి ప్రజల యొక్క అభివృద్ధికి చేయవలసిన విధానాల గురించి ప్రజలతో స్వయంగా మాట్లాడుతూ వారి యొక్క స్థితిగతులు తెలుసుకోవడానికి ప్రయత్నం చేస్తూ అనేక సమస్యలను ప్రజలు నుండి సేకరించడం జరిగిందన్నారు.ప్రధాని నరేంద్ర మోడీ ఒక్కొక్క ప్రాంతంలో ఉండే సామాజిక పరిస్థితులను బట్టి వారి అభివృద్ధికి చేయవలసినటువంటి అభివృద్ధి కార్యక్రమాలను సైతం మాన్ కి బాత్ కార్యక్రమాల ద్వారా తెలుసుకోవడం జరుగుతుందన్నారు.మండల కేంద్రంలో ప్రతి బూతు స్థాయిలో ఈ ఒక్క కార్యక్రమాన్ని వీక్షించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు పోలుసనీ తిరుపతిరావు,జిల్లా ఉపాధ్యక్షులు కాంతాల సర్వోత్తమ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి పెండ్యాల రాజు,బూత్ అధ్యక్షులు మేకల సాంబారెడ్డి, గుండెకారి అభిరామ్ తదితరులు పాల్గొన్నారు.

# శాకాహార సమాజ నిర్మాణానికి చేస్తున్న కృషి అభినందనీయం

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి ):**ప్రజలకు ధ్యానం అందించడంతో పాటు శాకాహార సమాజ నిర్మాణానికి పత్రీజీ చేస్తున్న కృషి అభినందనీయమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సుభాష్ కాలనీలో సింగరేణి వేడుకల మందిరంలో ఆదివారం పిరమిడ్ స్పిరుచ్యువల్ సొసైటీ మూవ్ మెంట్ ఆధ్వర్యంలో నిర్వహిం చిన ధ్యాన మహాసభలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి, సభనుద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు ధ్యానం అందించడంతో పాటు శాకాహార సమాజ నిర్మాణానికి పత్రీజీ కృషి చేయడం అభినందనీయమని కొనియాడారు. సామాన్య ప్రజల్లో అధ్యాత్మిక చైతన్యం వస్తే, భారతదేశం విశ్వ గురువు అవుతుందన్నారు. ఎంతోమంది గురువులు, మునులు, మహానుభావులు దేశానికి ఆధ్యాత్మికత అనే గొప్ప సంపదని ఇచ్చారని గుర్తుచేశారు. ధ్యానానికి మించిన సంపదలేదని, నిత్యం ధ్యానం మానసిక ప్రశాంతాత లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట దాట్ల శ్రీను, బుర్ర కొమురయ్య, పలువురు కాంగ్రెస్ నేతలు, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, ప్రజలు ఉన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ వెల్ఫేర్ సొసైటీ కార్యవర్గ సమావేశం



**వరంగల్ ఈస్ట్, జూన్ 30 (జనం సాక్షి)** వరంగల్ తూర్పు నియోజకవర్గం రంగసాయిపేటలోని సాయి నగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ వెల్ఫేర్ సొసైటీ కార్యవర్గ సమావేశం ఆదివారం కాలనీ అధ్యక్షులు రామానుజన్ జగదీశ్వర్ గృహమునందు జరిగింది. ఈ సొసైటీ దశమ వార్షికోత్సవ సందర్భంగా ,సర్వసభ్య సమావేశం కృష్ణాజిల్లా జగ్గయ్యపేట దగ్గరలోని వేదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం ఆవరణలో 20 అక్టోబర్ 2024 రోజు జరపాలని తీర్మానం చేసినారు. సొసైటీ యొక్క రెండు సంవత్సరాల ఆర్థిక నివేదికను సమర్పించుతూ, కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకోవాలని నిర్ణయించనైనది. ఈ కార్యక్రమంలో సొసైటీ గౌరవ అధ్యక్షులు రామానుజం జగదీశ్వర్ , అధ్యక్షులు బొల్లోజు కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి వెలిశాల శివకుమార్ , కోశాధికారి తొను పునూరి వెంకటరామ్ నరసయ్య , నారదాసు చందర్, అంకం వైకుంఠం, చిలుక మారియాదగిరి, మెంతుల వెంకటేశ్వర్లు, పూజారి రాజేశ్వరరావు, యెదులాపూరం నరసింహా చారి, మాలోత్ మున్న, బాల్నే శ్రీనివాస్, నాసం శ్రీనివాస్, బొల్ల బోయిన మల్లికార్జున్ , అనుమాండ్ల రమేష్, గజ్జల సత్యనారాయణ, షేక్ నాగూర్, బండారు సోమయ్య, పోడిశెట్టి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై కె తిరుపతి రావు

**నూగూర్ వెంకటాపురం జులై 30(జనం సాక్షి ):-** ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రం లోని పాలెం గ్రామ సమీపంలో ప్రధాన రహదారి పై ఎస్సై కె తిరుపతి రావు ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీ నిర్వహించారు. ఆదివారం సాయంత్రం పాలెం ప్రధాన రహదారి గ్రామ శివారులో వాహనాల తనిఖీ నిర్వహించి, ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాలపై కేసు నమోదు చేశారు. రవాణా శాఖ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేయడం తో పాటు, జరిమానాలు విధిస్తామని తెలిపారు. వాహన దారులు తప్పనిసరిగా ధ్రువీకరణ పత్రాలు, లైసెన్స్, ఇన్సూరెన్స్పత్రాలు ఉండాలని అన్నారు. ర్యాస్ డ్రైవింగ్ చేసిన వారిపై కేసులు వేస్తామన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే ప్రమాదాలు జరుగుతాయని, మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తే కేసులు తప్పవని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఎస్సై కె తిరుపతి రావు,సివిల్ పోలీస్లు, సీఆర్పీఫ్ సిబ్బంది పాల్గొన్నారు.



# రేపటి నుంచి అమల్లోకి కొత్తచట్టాలు

## జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి):**జులై 1 నుంచి భారత ప్రభుత్వ నూతన నేరన్యాయ చట్టాలు-2023 అమలులోకి రానున్నట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే పేర్కొన్నారు. నూతన చట్టాలపై ఆదివారం జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీస్ అధికారులకు, సిబ్బందికి నెల రోజుల పాటు శిక్షణ, అవగాహన కార్యక్రమ ముగింపు కార్యక్రమం నిర్వహించగా ఎస్పీ కిరణ్ ఖరే పాల్గొని నూతన చట్టాల నిర్వహణతోపాటు, విచారణలో పాటించవలసిన నూతన విధానాలపై పోలీసు అధికారులు, సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, అమల్లోకి రానున్న కొత్త చట్టాలు మనదేశ అంతర్గత భద్రతలో నూతన శకాన్ని ప్రారంభించనున్నాయని పేర్కొన్నారు. ఈ నూతన చట్టాల ద్వారా కేసుల దర్యాప్తు విధానాలు, విచారణ పద్ధతులలో మార్పు వస్తుందని, ప్రజలకి మరింత సమర్ధవంతంగా సత్వర సేవలు అందించే అవకాశం ఉంటుందని తెలిపారు. భారత్ స్వతంత్రదేశంగా మారిన తర్వాత కూడా వలస పాలన నాటి న్యాయచట్టాల ప్రకారమే నేరన్యాయ వ్యవస్థ, శాంతి భద్రతల పరిరక్షణ వ్యవస్థ నిర్వహించడం జరుగుతోందని చేశారు. ఇన్నేళ్లలో భారత న్యాయ్యవస్థ ఎన్నో సవాళ్లను ఎదుర్కొందని, అవసరాన్ని బట్టి ప్రజాభద్రత కోసం ఎన్నో చట్టాల రూపకల్పన జరిగిందని పేర్కొన్నారు. ఇప్పుడు అమలులోకి రానున్న నూతన చట్టాలు భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అధినియం మనదేశ శాంతిభద్రతల పరిరక్షణలో ఒక మైలురాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నూతన చట్టాల కార్యక్రమ ఇంచార్జీ డిఎస్పీ నారాయణ నాయక్, భూపాలపల్లి డిఎస్పీ సంపత్ రావు, రిజర్వు ఇన్స్పెక్టర్లు శ్రీకాంత్, రత్నం జిల్లా పరిధిలోని ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన భగత్ యూత్ సభ్యులు మరియు స్నేహితులు



**తొర్రూరు టౌన్ : జూన్ 30 (జనం సాక్షి)** తొర్రుర్ పట్టణం 11 వ వార్డు కి చెందిన మాటేటి వేణు ఇటీవల మృతి మృతి చెం దగా అతని స్నేహితులు ,భగత్ యూత్ సభ్యులు స్నేహితుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి 4500 రూపా యల ఆర్థికసాయం కుటుంబ సభ్యులకు అందచేశారు. భగత్ యూత్ అధ్యక్షులు పైండ్ల యాకన్నా సభ్యులు పసుల అనిల్ ,గొల్లపెల్లి సత్తయ్య, కక్కెర్ల రాజశేఖర్ ,చింతల సందీప్, కొత్తూరు వినయ్, పుప్పాల సంపత్, మడిపెద్ది వెంకన్న ,జంపాల మధు, ఉస్మాన్ ,బండి సంతోష్ ,బండి ప్రభాకర్ ,గోదాసి అనిల్, గుద్దేటి శ్రీకాంత్, సందేలా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ని కలిసిన బీజేపీ శ్రేణులు



**తొర్రూరు టౌన్: జూన్ 30 (జనం సాక్షి)** బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి వర్యులు గౌ' శ్రీ 'జి.కిషన్ రెడ్డిని ఈరోజు హైదరాబాద్లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేసిన బీజేపీ తొర్రూరు శ్రేణులు.. నరేంద్ర మోడీ నాయకత్వంలో మూడోసారి కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన తరుణంలో మోడీ మంత్రి వర్గం లో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి గా ఎన్నికైన తర్వాత ఈరోజు రాష్ట్ర పార్టీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గంలో బీజేపీ పార్టీ పటిష్టత కోసం మరింత పట్టుదలతో క్రృషి చేయాలని సూచిం చారు. బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రాం మోహన్ రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్, ప్రధాన కార్యదర్శి పైండ్ల రాజేష్, బీజేవైఎం తొర్రూరు అర్బన్ అధ్యక్షుడు కాగు నవీన్, ప్రధాన కార్యదర్శి నూకల నవీన్, సోషల్ మీడియా కన్వీనర్ కుమ్మరికుంట్ల శివ, ఓబీసీ మోర్చ రాయపర్తి మండలం అధ్యక్షుడు పెండ్యాల గణేష్ తదితరులు కేంద్ర మంత్రి వర్యులు కిషన్ రెడ్డి గారిని కలవడం జరిగింది.

# ఘనంగా పాకాల మహిళా బ్యాంక్ వార్షికోత్సవం



**నర్సంపేట జనం సాక్షి (జూన్ 30)**పాకాల మహిళా బ్యాంక్ 23వ వార్షిక మహాసభ పాకాల మహిళా బ్యాంక్ అధ్యక్షురాలు పెండెం రాజేశ్వరి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పెండెం రాజేశ్వరి మాట్లాడుతూ మహిళా బ్యాంకు నందు మూడు వేల పైచిలుకుల సభ్యులు గల సంఘంలో ఈ ఆర్థిక సంవత్సరం 25 లక్షల నికర లాభం అర్జించిందని అన్నారు. ఆరు కోట్లతో సంఘం వివిధ రుణాల ద్వారా సభ్యులకు ఆర్థికంగా అండగా ఉందని అన్నారు. సంఘాన్ని నమ్మి ఫిక్స్ డిపాజిట్ల పెరుగుతున్నాయని వర్షం వ్యక్తం చేశారు. వ్యాపార రుణాలు, పాడి గేదెల రుణాలు, వ్యవసాయ రుణాలు ద్వారా సంఘం సభ్యులను ఆర్థికంగా నిలదీక్కునే ప్రయత్నాలు చేస్తున్నాయని అధ్యక్షులు అన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి ఇమ్మడి పద్మ, గొర్రె రాధా,గండు శ్రీదేవి,గాధగోని నిర్మల, రాపాక మాణిక్యం,మండల పద్మ, దేవులపల్లి వాణి, బొమ్మగాని మంజుల, గుడిశాల రజిత, లీగల్ అడ్వైజర్ పెండెం శివానంద్, సంఘ సిబ్బంది కీసర విజయ,రంజిత్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.